ప్రజల మాట ప్రగతి బాట

# ధర్మపురి నియోజకవర్గం

# గీత కార్మికులకు అండగా బీఆర్ఎస్



వెల్గటూర్: గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కొప్పుల



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

- చెట్టు పన్ను రద్దు చేసిన ఘనత కేసీఆర్‌దే
- బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్
- వెల్గటూర్‌లో కారు గుర్తుకే ఓటెస్తామంటూ గీత కార్మికుల తీర్మానం

వెల్గటూర్, నవంబర్ 18: తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ గౌడ కులస్తులకు తోడుగా ఉంటున్నదని ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. చెట్టు పన్ను రద్దు చేసిందని, హైదరాబాద్‌లో నీరా కేఫ్‌లు, వైన్స్‌లో 15 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతున్నదని పేర్కొన్నారు. మండలకేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని వచ్చే ఎన్నికల్లో మా మద్దతు బీఆర్ఎస్‌కేనని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కార్యక్రమానికి కొప్పుల హాజరై మాట్లాడారు. వెల్గటూర్‌లో ప్రాజెక్టు పనుల్లో భాగంగా ఈత, తాటి వనం పోతున్నయని తెలిసి పరిహారంతో పాటు మండలం కేంద్రంలో 4 ఎకరాల భూమి, 4 వేల ఈత, తాటి మొక్కలను నాటించామని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గౌడ సంఘ నాయకులను మంత్రి సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరగా మంత్రి కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు బందెల నర్సయ్య, ఉపాధ్యక్షుడు బూరగడ్డ సంతోష్, కమిటీ నాయకులు రంగు భీమయ్య, రంగు లస్మయ్య, రంగు రాజయ్య, చిన్నయ్య, గడ్డ సత్యనారాయణ, బుర్ర చిలుకలయ్య, నేరెల్ల భూమేశ్, సింగం శ్రీనివాస్, లక్ష్మీనారాయణ, భూమేశ్, బందెల చంద్రయ్య, సతీశ్‌తో పాటు జడ్పీటీసీ బొడ్డు సుధారాణి, ఎంపీటీసీ పెద్దూరి హారిక-భరత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనుగోటి రామ్మోహన్‌రావు, గంద్ర నర్సింగరావు, గంద్ర విష్ణువర్ధన్‌రావు, రాంచందర్‌రావు, పట్టణాధ్యక్షుడు రంగు తిరుపతి గౌడ్, గుండా జగదీశ్వర్ గౌడ్, బందెల రాజేశ్, మేర్గు అశోక్, మోత్కురి శేఖర్, ఇప్పలావణ్య, గౌడ సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో మహిళల చేరికలు

వెల్గటూర్ మండలంలోని కప్పరావుపేట గ్రామం నుంచి వివిధ పార్టీలకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధర్యంలో చేరారు. వారికి కొప్పుల కం డువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎండపల్లి మండలంలోని సూరారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొడ్డు సుధారాణి, సర్పంచ్ బోడకుంటి రమేశ్, ఎంపీటీసీ పెద్దూరి హారిక-భరత్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పొనుగోటి రామ్మోహన్‌రావు, గంద్ర నర్సింగరావు, గంద్ర విష్ణువర్ధన్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు చ ల్లూరి రాంచందర్‌గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు రంగు తిరుపతి గౌడ్, గుండా జగదీశ్వర్‌గౌడ్, కొప్పుల సురేశ్, అశోక్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మా మద్దతు బీఆర్ఎస్‌కే..

- మా ఓటు ఈశ్వర్ కే నంటూ ధర్మపురిలో దివ్యాంగుల తీర్మానం
- కొప్పుల ఈశ్వర్‌కు రోజురోజుకూ మరింత పెరుగుతున్న ప్రజాదరణ



ధర్మపురి: కారు గుర్తు కే మా ఓటు అంటూ ప్రమాణం చేస్తున్న దివ్యాంగులు

ధర్మపురి/ధర్మపురి రూరల్, నవంబర్ 18: ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల నుంచి ఆదరాభిమానాలు రోజురోజుకూ వెల్లువెత్తుతున్నాయి. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న కొద్దీ ఓటర్లల్లో ఉత్సాహం కొత్త పుంతలు తొక్కుతున్నది. ఎప్పుడు పోలింగ్ తేదీ వస్తుందా.. కారు గుర్తు పై ఓటు వేసి సీఎం కేసీఆర్, మంత్రి ఈశ్వర్‌పై వారికున్న అభిమానాన్ని ఎప్పుడు చాటుకుందామా..అని ఎదురుచూస్తున్నారు. శుక్రవారం నియోజకవర్గ దళితులంతా రాయపట్నం నుంచి ధర్మపురికి పాదయాత్ర చేసి, కారు గుర్తుకే మా మద్దుతు అంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. హస్తం, కమలం పార్టీల నేతలకు గుబులు పుట్టించారు. శనివారం దివ్యాంగులు మేము సైతం అంటూ ముందుకు వచ్చి ధర్మపురి పట్టణ నడిబొడ్డున ఛత్రపతి శివాజీ విగ్రహం సాక్షిగా కారు గుర్తుకే మా మద్ద తు అని తీర్మానం చేసి ప్రమాణం చేశారు. సీఎం కేసీఆర్ చెప్పినట్లు సద్దితిన్న రేవు తలవాలని నియోజకవర్గ ప్రజలకు ఈ సందర్భంగా పలురువు దివ్యాంగులు పిలుపునిచ్చారు. దివ్యాంగుల సంక్షేమం గురించి గతంలో ఏ ప్రభుత్వం ఆలోచించలేదని, సీఎం కేసీఆర్ మాత్రమే దివ్యాంగుల గురించి ఆలోచించి వారి సంక్షేమాన్ని దేశంలోనే నంబర్‌వన్‌గా ఉంచారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా దివ్యాంగులను ఇంతగా ఆదరిస్తున్న దాఖలాలు లేవన్నారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులకు రూ.4వేల ఆసరా పింఛన్ ఇవ్వడంతో పాటు ఎన్నో పథకాలను వర్తింపజేసిందన్నారు. దివ్యాంగులకు ఆర్థిక పునరావాస పథకం ద్వారా రూ.50 వేల నుంచి రూ.3 లక్షల వరకు సబ్సిడీ రుణాలు అందిస్తున్నదని, దివ్యాంగులను సకలాంగులు వివాహం చేసుకుంటే రూ.లక్ష తో పాటు కల్యాణలక్ష్మి పథకం వర్తింపజేస్తున్నారన్నారు. దివ్యాంగుల సంపూర్ణ మద్దతు ఎప్పటికీ సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల కేనన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల నెట్‌వర్క్ కోఆర్డినేటర్ బండి సత్యనారాయణ, ధర్మపురి, వెల్గటూర్, ఎండపెల్లి మండలాల అధ్యక్షులు ముత్తునూరి మహేశ్, బండిమీది నరేశ్, దేవి నాగేందర్, దివ్యాంగుల సంఘం నాయకులు కందికట్ల సత్యనారాయణ, జక్కుల మల్లయ్య, ఎడ్ల శంకరయ్య, లావణ్య, వెంకవ్వ, శ్రీకాంత్, సత్తయ్య, రమేశ్, అనిల్, పోచయ్య, రాజేశం, సతీశ్, రాజు పాల్గొన్నారు.



వెల్గటూర్: పాదయాత్ర చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ యువత

## పాదయాత్రగా వెళ్లి.. ముడుపుకట్టి

వెల్గటూర్, నవంబర్ 18: బీఆర్ఎస్ ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు బిడారి తిరుపతి, యువకుల ఆధ్వర్యంలో కిషన్‌రావుపేటలోని నాగపల్లి లక్ష్మీనర్సింహస్వామి ఆలయం నుంచి ముడుపును ఎత్తుకుని కోటిలింగాల కోటేశ్వర స్వామి ఆలయం వరకు పాదయాత్రగా వెళ్లి పూజలు చేసి ముడుపు కట్టారు. ఈ పాద యాత్రకు వెల్గటూర్, ఎండపల్లి, ధర్మారం, ధర్మపురి మండలాల నుంచి సూమారు 3 వేల మంది యువకులు తరలివచ్చి పాద యాత్రకు మద్దతు తెలిపారు. కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ పత్తిపాక వెంకటేశ్, నాయకులు పొనుగోటి విజయరంగారావు, పొనుగోటి రామ్మోహన్‌రావు, గంద్ర విష్ణువర్ధన్‌రావు, గాజుల మల్లేశం, గంద్ర నర్సింగరావు, చల్లూరి రాంచందర్‌రావు, సింహాచలం జగన్, యువ నాయకులు మూగల సత్యం, పెద్దూరి భరత్, ఎండీ రియాజ్, రామగిరి మల్లేశ్, పూదరి రాజేందర్, నైనాల అజయ్, తరాల్ల శివ కుమార్, ఇప్పల రాజ్‌కుమార్, అల్లె వెంకటేశ్, గాజుల భానేశ్, రవీందర్, తిరుపతి, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు పెగడపల్లిలో కవిత రోడ్ షో

పెగడపల్లి, నవంబర్ 18: మండల కేంద్రంలో ఆదివారం ఎమ్మెల్సీ, జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రోడ్ షోలో పాల్గొననున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు లోక మల్లారెడ్డి, బండి వెంకన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు మద్దతుగా స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద నుంచి బస్టాండ్ వరకు రోడ్ షో కొనసాగుతుందని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

## ధర్మారంలో మంత్రి ఈశ్వర్ పర్యటన

ధర్మారం,నవంబర్18: ధర్మపురి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు పార్టీ మండలాధ్యక్షుడు రాచూరి శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మధ్యాహ్నం 2 గంటలకు ధర్మారంలో వివిధ పార్టీల నుంచి మంత్రి సమక్షంలో చేరికలు ఉంటాయని వివరించారు. 3 గంటలకు రామయ్యపల్లి, సాయంత్రం 4 గంటలకు చింతలపల్లి, 4.30 గంటలకు రచ్చపల్లి, 6 గంటలకు పైడిచింతలపల్లి, రాత్రి 7 గంటలకు కానంపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## 23 నుంచి ధర్మపురిలో పంచపర్వాలు

ధర్మపురి, నవంబర్ 18: ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు పంచపర్వాల సందర్భంగా ధర్మపురి క్షేత్రానికి భక్తులు అధిక సంఖ్యలో తరలిరానున్నందున భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థానం ఈవో సంకటాల శ్రీనివాస్ తెలిపారు. పంచపర్వాల్లో అంతర్భాగంగా లక్ష్మీనర్సింహస్వామివారి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీవేణుగోపాల స్వామివారి ఆలయంలో ఈనెల 25న సాయంత్రం 6గంటలకు తులసీకల్యాణం వైభవంగా నిర్వహించనున్నట్లు, అదే విధంగా అనుబంధంగా ఉన్న రామలింగేశ్వరాలయంలో 26న వైకుంఠ చతుర్థి పర్వదినం సందర్భంగా రాత్రి 10 నుంచి 12 గంటల వరకు రామలింగేశ్వర స్వామివారికి మహారుద్రాభిషేకం నిర్వహిస్తున్నామన్నారు. 27న కార్తీక పౌర్ణమి సందర్భంగా బ్రహ్మ పుష్కరిణి(కోనేరు)లో సహస్ర దీపాలంకరణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



ధర్మారం: ధర్మారంలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ధర్మారం,నవంబర్18: బీఆర్ఎస్ ధర్మపురి అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ తరపున ధర్మారం మండలంలో బీఆర్ఎస్ నాయకులు శనివారం ప్రచారం చేశారు. ధర్మారం, బొట్లవనపర్తి, కొత్తూరు, దొంగతుర్తి, బొమ్మారెడ్డిపల్లి, నంది మేడారం గ్రామాలలో పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల కార్యకర్తలు ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టో పత్రాలను పంచుతూ కారు గుర్తుకు ఓటు వేసి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## యువతి వివాహానికి సాయం

ధర్మారం,నవంబర్ 18: కొత్తపల్లి గ్రామానికి చెందిన కొమ్ము మమతకు అలయన్స్ క్లబ్ బాధ్యులు సాయం అందించారు. నిరుపేద కుటుంబానికి చెందిన కొమ్ము లక్ష్మి, బుచ్చయ్యల కుమార్తె మమత పెండ్లి నిశ్చయమైంది. తండ్రి బుచ్చయ్య చనిపోయాడు. తల్లి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నది. యువతి కుటుంబ పరిస్థితి తెలుసుకున్న ధర్మారం జెర్సీ పాల కేంద్రం నిర్వాహకుడు దాడి ఐలయ్య క్లబ్ దృష్టికి తీసుకు వచ్చారు. క్లబ్ 258 జోన్ చైర్మన్ తాళ్లపల్లి సురేందర్ గౌడ్ శనివారం డ్రెస్సింగ్ మమతకు అందజేశారు. క్లబ్ సెక్రటరీ మామిడి శెట్టి శ్రీనివాస్, పిఆర్వో బైరి చంద్రమౌళి, సభ్యులు కనగర్తి అరుణ్ కుమార్, కిషోర్,దాడి ఐలయ్య పాల్గొన్నారు.

పెగడపల్లి, నవంబర్ 18: నంచర్ల గ్రామానికి చెందిన పేదింటి ఆడబిడ్డ పెండ్లికి దాతలు పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందజేశారు. నంచర్ల గ్రామానికి చెందిన పురం భూలక్ష్మికి కూతురు సమత ఉంది. సమత తండ్రి చిన్నతనంలోనే చనిపోగా, తల్లి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో వంట కార్మికురాలిగా పని చేస్తోంది. పేద కుటుంబానికి చెందిన సమతకు పెండ్లి కుదురగా, ఇంట్లో చిల్లిగవ్వ లేకపోవండతో గ్రామానికే చెందిన శ్రీరామ చారిటబుల్ ట్రస్ట్ వారిని భూలక్ష్మి సంప్రదించి తన బాధను చెప్పుకుంది. దీంతో ట్రస్ట్ సభ్యులు పలువురు దాతలను సంప్రదించగా, రూ.46 వేల నగదు, రూ.21 వేల విలువైన పుస్తెమట్టెలు, కూరగాయలు, ఇతర సామగ్రిని శనివారం వారికి అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పెంట శ్రీనివాస్, సభ్యులు చేపూరి మల్లేశంగౌడ్, కమలశ్రీ, సత్యనారాయణరావు, చేపూరి సంతోష్‌గౌడ్, లింగాల లచ్చయ్య, చింతపండు విఠల్ తదితరులున్నారు.